మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


అది మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువు.. ఆ పక్కనే 3అడుగులకు పైగా పేరుకు పోయిన చెత్తాచెదారంతో నిండిన డంపింగ్ యార్డ్..పందులు స్వైర విహారం చేస్తూ దర్శన మిచ్చేవి అక్కడ..అటు వైపు కనీసం చూడడానికి కూడా ఇష్టపడి జనం.. అటుగా వెళ్లాలంటే ముక్కు మూసుకుని దుస్థితి, ప్రజలు దుర్వాసనతో ఇబ్బం దులు పడుతున్నా పట్టిం చుకోని పరిస్థితి ఇదంతా గతం. స్వరాష్ట్రంలో పరిస్థి తులు మారాయి. ఆధ్యా త్మికత, ఆహ్లాదం,పచ్చద నం, పర్యాటకానికి ప్రభుత్వం ప్రాధా న్యత ఇస్తున్న ది. ఇందులో భాగంగా మహబూబ్ నగర్‌జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద మినీ శిల్పారామం ఏర్పాటుకు ఇటీవలే సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ప్రతిష్టా త్మకంగా ప్రత్యేక ఆకర్షణగా రూపు దిద్దుకుం టున్నది. సుమారు 7ఎకరాల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్, సైకిల్ ట్రాక్, ఫౌంటేన్, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్న చిన్న ఫంక్షన్లు చేసుకోవడానికి వీలుగా ఓపెన్ హాల్ నిర్మిస్తూ హైదరాబాద్ తరహాలో ఏర్పాటుకు యుద్ధ ప్రాతికదన పనులు జరుగు తున్నాయి.

- మినీ ట్యాంక్ బండ్ వద్ద శ్రీకారం
- హైదరాబాద్ తరహాలో నిర్మాణం
- రూ.25 కోట్లకు చేరిన అంచనా వ్యయం
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- దాదాపు 7ఎకరాల విస్తీర్ణం
- ఆహ్లాదంతో పాటు పర్యాటక సొబగులు




# మన శిల్పారామం... పాలమూరుకు.. మరో మణిహారం..!

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,డిసెంబర్ 16,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్‌కు మరో మణిహారం ఏర్పాటు కానున్నది. ఇప్పటికే జిల్లా కేంద్రం అభివృద్ధిలో దూసుకుపోతుండగా మరో వైపు మినీ ట్యాంక్‌బండ్, తీగల వంతెన పనులు కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నది. ఇదిలా ఉండగా ప్రజలకు మరింత ఆహ్లాదంతోపాటు పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ట్యాంక్ బండ్ పక్కనే మినీ శిల్పారామం నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించమని అధికారులకు సూచించారు. ఈమేరకు అధికారులు ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం నుంచి నిధులు కూడా మంజూరు చేయించారు. దీంతో ఓ డంపింగ్ యార్డు స్థలంలో అందరూ ఆశ్చర్య పడేలా, అందరినీ అబ్బుర పర్చేలా అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు మంత్రి శ్రీనివాస్‌గౌడ్. కళాకారులు బండరాయిని చెక్కి శిల్పం తయారు చేసినట్లు ఓ డంపింగ్ స్థలాన్ని శిల్పారామంగా అద్భుతంగా అందంగా కనులవిందుగా ఆహ్లాదంగా పర్యాటకంగా మారుస్తున్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ..పర్యటిస్తూ..పరిశీలిస్తూ దగ్గరుండి మరీ సూచనలు సలహాలు అందిస్తున్నారు.

**డంపింగ్ యార్డును తొలగించి..శిల్పారామంగా మలిచి..**

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచనల మేరకు మహబూబ్‌నగర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద మినీ శిల్పారామం ఏర్పాటుకు నిర్ణయించారు. అయితే ఆప్రాంతంలో సుమారు 6.8 ఎకరాల్లో మూడున్నర అడుగులు మేర లోతు చెత్తాచెదారం పేరుకుపోయింది. అధికారులకు ఏం చేయాలో తోచని పరిస్థితుల్లో ఏది ఏమైనా అదే ప్రాంతంలో శిల్పారామం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఖర్చు ఎక్కువైనా వెనకడుగు వేయొద్దని ఆదేశించారు. దీంతో సుమారు 7ఎకరాల్లో 3అడుగుల మేర చెత్తను తొలగించారు. ఇలా చేయడంతో సమయంతోపాటు అంచనా వ్యయం కూడా పెరిగింది. రూ.13కోట్లతో పనులకు శ్రీకారం చుట్టగా రూ.25కోట్లకు చేరింది. అయినా సరే సామాన్యులు, పేదలు హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్లి ఖర్చు చేసి ఇబ్బందులు పడకుండా పర్యాటకంగా పాలమూరును అభివృద్ధివైపు పరుగులు పెట్టిస్తున్నారు.

**సకల వసతులు**

మినీ శిల్పారామంలో హైదరాబాద్‌లోని శిల్పారామం కంటే కూడా ఎక్కువ ఎత్తులో ఉండేలా ఆర్చి నిర్మిస్తున్నారు. అతిపెద్ద పార్కింగ్ జోన్‌తోపాటు ఫౌంటేన్, బర్త్ డే పార్టీలు చేసుకునేందుకు వీలుగా హాల్ నిర్మాణం జరుగుతున్నది. 700 మంది కూర్చునేందుకు వీలుగా బంకెట్ హాల్ ఏర్పాటు చేస్తున్నారు. షాపింగ్ చేసుకునేందుకు వీలుగా 46స్టాళ్లను నిర్మించి ముఖ్యంగా మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించనున్నారు. పచ్చదనం, హరితహారం స్ఫూర్తిని నింపేలా పెద్ద ఎత్తున మొక్కలు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణ ప్రజలతోపాటు జిల్లా కేంద్రానికి వచ్చే వారికి ఆహ్లాదం పంచేలా అన్ని రకాల వసతులతో తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్నది.

**మహిళా సంఘాలకు ప్రాధాన్యం**

జిల్లాలోని మహిళా సంఘాలు ఇప్పటికే చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నాయి. హరితహారం మొక్కల పంపకంలో భాగంగా సీడ్ బాల్స్ తయారీలో గిన్నీస్ బుక్ రికార్డు సృష్టించారు. అతి తక్కువ సమయంలో సీడ్ బాల్స్ తయారు చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. మహా పేరుతో వివిధ రకాల వస్తువులు, తిను బండారాలు, అల్లికలు,కుట్లు తయారు చేసి మార్కెటింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వారినని ప్రోత్సహిస్తూ శిల్పారామంలో స్టాళ్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రాధాన్యతక కల్పించనున్నారు. వివిధ రకాల దుస్తులతోపాటు, కుట్లు, అల్లికలకు సంబంధించిన వస్తువులను ప్రదర్శించనున్నారు, తిను బండారాలతోపాటు వివిధ రకాల ప్రొడక్టులను మార్కెటింగ్ చేసుకునేందుకు అవకాశం కల్పించనుండంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అభివృద్ధి, సంక్షేమానికి వెనకాడం : పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

మా ప్రాంత ప్రజల కోసం అభివృద్ధి సంక్షేమానికి ఎన్ని నిధులు అయినా ఖర్చు చేస్తాం. సీఎం కేసీఆర్ గారిని ఒప్పించి నిధులు సమకూర్చుకుంటాం. 2014కు ముందు ప్రస్తుతం జిల్లా కేంద్రంలో పరిస్థితులు చాలా మారాయి. కొత్తగా వచ్చిన వారు ఊహించని విధంగా మార్పులు చోటుచేసుకున్నాయి. జంక్షన్ల అభివృద్ధితోపాటు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను సమూలంగా మార్చేశాం. మినీ ట్యాంక్‌బండ్‌తోపాటు లక్నవరం తరహాలో తీగల వంతెన బోటింగ్ ఏర్పాటు చేస్తున్నాం. వర్షాకాల కారణంగా పనులు కాస్త జాప్యం జరిగింది. లేదంటే ఇప్పటికే పూర్తయ్యేవి. పట్టణవాసులకు సాయంత్రం సమయంలో సేద తీరేందుకు ఒక్క పార్కు కూడా లేకుండే. ప్రస్తుతం వార్డుకు ఒక్క పార్కు ఏర్పాటు చేస్తున్నాం. దేశంలోనే అతిపెద్దదైన కేసీఆర్ అర్బన్ ఎకో పార్కును కూడా అద్భుతంగా మార్చేశాం. నేడు వందలాదిగా పర్యాటకులు తరలివస్తున్నారు. మినీ శిల్పారామం ఏర్పాటులోనూ ఎక్కడా కాంప్రమైజ్ కావడం లేదు. అత్యాధునికంగా అన్ని రకాల వసతులతో హైదరాబాద్‌కు దీటుగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి.



## సమగ్రామాభివృద్ధికి కృషి చేస్తా...

**కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**

**కల్వకుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** పురపాలక సంఘం కల్వకుర్తి సాధరణ సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పురపాలక శాఖ మంత్రి వర్యులు కేటీఆర్ ఆధ్వర్యంలో పట్టణాలు చాలా - మిగతా2లో..



## చిన్నపిల్లల ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మహబూబ్‌నగర్ బ్యూరో (నారాయణపేట),డిసెంబరు 16 ప్రభాతవార్త :** శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా కేంద్రంలోని వంద పడకల చిన్న పిల్లల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ రోగులకు అందిస్తున్న వైద్యంపై డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. రోజు వారి ఓపిల వివరాలను వారికి - మిగతా2లో..



## ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుంది

**గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**మహబూబ్‌నగర్ బ్యూరో (గద్వాల),డిసెంబరు 16 ప్రభాతవార్త :** మన ఊరు మనబడి కార్యక్రమంలో పాఠశాలల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం వడ్డేపల్లి మండలంలోని పలు గ్రామాలను సందర్శించి మన ఊరు మనబడి - మిగతా2లో..

## రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాకు 4బంగారు పథకాలు..

**గవర్నర్ చేతుల మీదుగా బంగారు పథకం అందుకున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష..**



గవర్నర్ చేతుల మీదుగా బంగారు పథకం మెమొంటో అందుకుంటున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన వనపర్తి జిల్లాకు నాలుగు బంగారు పథకాలు, నాలుగు సేవా పథకాలు అందుకోవడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రాజ్ భవన్ దర్బార్ హాల్‌లో గురువారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019-20, 2020-21, 2021-22 సంవత్సరానికి గాను ఉత్తమ సేవలు అందించిన వనపర్తి జిల్లాకు చెందిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిక్ బాష, జిల్లా అదనపు - మిగతా2లో..

## మన్యంకొండ క్షేత్రాన్ని దివ్యక్షేత్రంగా మారుస్తాము..!

**మన్యంకొండ అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల చేస్తూ**
**390 జిఓ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి**
**దేవాలయ అభివృద్ధికి రూ. 6 కోట్లతో జీఓ విడుదల**
**రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 16 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే అతిపెద్ద దేవాలయంగా, గ్రేడింగ్‌లో ప్రథమ స్థానంలో ఉన్న మన్యంకొండ దేవాలయాన్ని దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దాలన్న తలంపుతో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న జిఓ నంబర్ 390 ద్వారా రూ. 50 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 25 కోట్లు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో 25 కోట్ల రూపాయలతో మన్యకొండలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి 6 కోట్ల రూపాయలను కూడా విడుదల చేస్తూ 391 జిఓను విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని నూతన కలెక్టర్ కార్యాలయంలోని స్టేట్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గతంలో మునుల కొండగా ఉన్న మన్యంకొండకు తిరుపతికి ఉన్న పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, తిరుపతికి వెళ్లలేని భక్తులు మన్యంకొండకు వచ్చి వారి మొక్కులను తీర్చుకోవచ్చనే గొప్ప నమ్మకం ఉందని తెలిపారు. ఒక్క ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదతర రాష్ట్రాల నుండి కూడా ఇక్కడికి భక్తులు



మన్యంకొండ ఆలయ అభివృద్ధి గురించి అధికారులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వస్తున్నారని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో తెలంగాణలో ఎక్కడలేని విధంగా సుబ్రమణ్య స్వామి దేవాలయం వద్ద ఉన్నట్లుగా మొట్టమొదటి రోప్‌వేను ఏర్పాటు చేస్తున్నామని, అన్నదాన సత్రం, కళ్యాణకట్ట, షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇదివరకే 15 కోట్ల రూపాయలతో టూరిజం హోటల్ చేపట్టనున్నామని, దేవాలయం కొండపై 18 రూములతో భక్తులకు వసతి సౌకర్యం కల్పించామని, కళ్యాణకట్ట ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మన్యంకొండను దివ్యక్షేత్రంగా చేయాలన్నదే తమ ఉద్దేశమని మంత్రి తెలిపారు. మహబూబ్‌నగర్, రాయచూర్ ప్రధాన రహదారి నుండి దేవాలయానికి వెళ్లే రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చడం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయన్నారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న రోప్‌వే, అన్నదాన సత్రంతో పాటు, పార్కు, దశావతారం ఏర్పాటుచేస్తున్నామని, పూర్తిస్థాయిలో మన్యంకొండను - మిగతా2లో..

## సంక్షేమ పథకాలతో అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం

**నిరుపేదలకు అండగా నిలిచి ఆర్థిక తోడ్పాటును అందిస్తుంది..**
**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



లబ్దిదారునికి చెక్కు అందిస్తున్న వ్యవసాయశాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలబడి, వారికి ఆర్థిక పరమైన తోడ్పాటును అందిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు అండగా - మిగతా2లో..

## 48 గంటల వంట వార్పు కార్యక్రమం విజయవంతం..

**కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా..**

**వనపర్తి టౌన్,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని పని తగ్గించాలని డిమాండ్ చేస్తూ గత 48 గంటలపాటు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుట్ట ఆంజనేయులు, మండ్ల రాజులు, ఆశా కార్యకర్తలు, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుఉలు బుచ్చమ్మ, సునీత లు మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని , ఈలోపు ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లు ఫిక్స్ వేతనం రూ.10వేలు వెంటనే నిర్ణయం చేయాలని 2022 డిసెంబర్ 6నుండి లెప్రసీ సర్వేకు ప్రభుత్వం అదనంగా డబ్బులు చెల్లించాలని, 2023 జనవరి 18 నుంచి నిర్వహించె కంటి వెలుగు పనికి అదనంగా డబ్బులు చెల్లించాలని, గతంలో ఆశలు నిర్వహించిన లెప్రసీ, కంటి వెలుగు పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఆశలకు పని భారం తగ్గించాలని. జాబ్ చార్జ్‌ను విడుదల చేయాలని, కేంద్రం చెల్లించిన క రోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ.1000 చొప్పున 16 నెలల బకాయి డబ్బులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. 32 రకాల రిజిస్టర్స్ ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని, ఆశలు రిజిస్టర్స్ కోసం పెట్టిన




ఆశ కార్యకర్తల నిరసనకు మద్దతు తెలుపుతున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

ఖర్చులు చెల్లించాలని, క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని జిల్లా ఆసుపత్రిలో ఆశలకు రెస్టు రూమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఆశ కార్యకర్తలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని అధికారుల వేధింపులను అరికట్టాలని కోరుతున్నామని అన్నారు. అనేక డిమాండ్ల సాధన కోసం - మిగతా2లో..

## పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరు బాధ్యతగా కృషి చేయాలి..

**నేరం చేసిన వారికి న్యాయస్థానంలో**
**కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం..**
**ఫోక్సో ఎస్టీ, ఎస్సీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్**
**పూర్తి చేసి 60రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి..**
**రౌడీలు, కేడీలు సస్పెక్ట్‌ల యొక్క కదలికలపై**
**నిరంతరం నిఘా పెట్టాలి:జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు.**

**వనపర్తి క్రైమ్,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదు అయి పెండింగ్ లో ఉన్న కేసులలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ను పెంపొందించి సత్వర పరిష్కారం కు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి ఓల్డ్ యుఐ, గ్రేవ్ కేసులు, ఎస్టీ, ఎస్సీ కేసులు, కాంటెస్ట్ కేసులపై రివ్యూ



నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అపూర్వరావు

నిర్వహించారు. నమోదు అయిన కేసులలో శిక్షల శాతంను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న కేసులలో గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల గురించి పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నేర సమీక్ష - మిగతా2లో..

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల ప్రధాన కార్యదర్శిగా కురుమయ్య ఎంపిక..



**జల్లాఘణపురం,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల ప్రదాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన కురుమయ్యను ఎంపిక చేసినట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షులు మల్లికార్జున తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ప్రత్యేక సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించి నూతన మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు కురుమయ్య తెలిపారు. ఈ సందర్భంగా కురుమయ్య మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారం కై ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. సదరం సర్టిఫికేట్లు లేని వికలాంగుల సోదరులకు ప్రత్యేక చొరవతో సర్టిఫికేట్ పొందేలా సహకరాం అందిస్తానని అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు రాజు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రామకృష్ణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల అధ్యక్షులు శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి...

**సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు**



**కల్వకుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** డిసెంబర్ 21,22, 23వ తేదీల్లో సీఐటీయూ రాష్ట్ర 4వ మహాసభలు సిద్ధిపేటలోని మల్లు స్వరాజ్యంనగర్‌లో చేపడుతున్న సందర్భంగా కల్వకుర్తిలోని ఎల్ఐసీ కార్యాలయం ముందు కార్మికులు ఉద్యోగులతో మహాసభల పోస్టర్ విడుదల చేశారు. మహాసభల సందర్భంగా 23వ తేదీన భారీ బహిరంగ సభ ఉంటుందని, ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా కేరళ కార్మిక శాఖ మాత్యులు కా మ్రేడ్ వి.శివన్‌కుట్టి హాజరవుతున్నారన్నారు. మహాసభల్లో కార్మికుల కనీస వేతనా లు లేబర్ కోడ్‌ల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థలు అయినటువంటి ఎల్ఐసీ, రైల్వే లాంటి సంస్థలను కారుచౌవుకగా బడా కార్పొరేట్లకు అప్పజెప్పే ప్రభుత్వ విధానాలను స్కీం వర్కర్లు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చర్చించి రాబోయే రోజుల్లో కార్మికుల హక్కులను సాధించుకునేందుకు తగిన పోరాటాలు కార్యక్రమాలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ యూనియన్ నాయకులు యాదగిరిగౌడ్, వీరయ్య, పాషా, శ్రీనివాస్, శ్రీధర్, నిరంజన్, బాలయ్య, జగన్, ఎన్.బాలయ్య, యాదయ్య, పర్వతాలు, వెంకటయ్య, భీరయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

## మీ సేవల్లో అధిక వసూళ్లకు పాల్పడిన 16 కేంద్రాలపై చర్యలు...

**- మీ సేవ కేంద్రాలు ప్రజలకు పారదర్శకంగా పనిచేయాలి...**

**- అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ప్రజలకు ప్రభుత్వ సర్వీసులను పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాలు ప్రజలకు పారదర్శకంగా పని చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ సూచించారు. మీ సేవ కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా రైతుల నుంచి అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని మీ సేవ కేంద్రాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని 134 మీసేవా కేంద్రాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధిక వసూళ్లకు పాల్పడుతున్న 16 మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాలను అమలుపరిచేందుకు 6 మంది సభ్యులతో కూడిన 3 బృందాలు ఏర్పాటు చేసి మారువేషంలో సామాన్య రైతులు లాగా వెళ్లి పరిశీలించిన సందర్భంలో అధిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయ్యిందని వెల్లడించారు. ప్రభుత్వ, ప్రభుత్వ సర్వీసులను పారదర్శంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాలు అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో 26మీ సేవ కేంద్రాలు జీరో నమోదు కార్యక్రమాలు చేపడుతున్నాయని, వాటిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదని తెలుపాలన్నారు. కొన్ని మీ సేవ కేంద్రాలు తప్పుడు ధృవపత్రాలను సమర్పించి అధిక వసూలు చేపడుతున్నారని, వారికి సంబంధించిన పూర్తి సమాచారం మా వద్ద ఉందని, అట్టి మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మీ సేవ సూపరింటెండెంట్ బాల్‌రాజు, మేనేజర్ నరేష్, శ్రీనివాస్, రాము తదితరులు ఉన్నారు.



## వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుపర్చాలి...

**వీఆర్ఏ జేఏసీ జిల్లా చైర్మన్ ఆర్.విజయ్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 మంది వీఆర్ఏలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చర్చల పేరుతో ఆహ్వానించి సమస్య పరిష్కారిస్తానని చెప్పిన మంత్రి హామీని వెంటనే నిలబెట్టుకోవాలని వీఆర్ఏ జేఏసీ జిల్లా చైర్మన్ ఆర్.విజయ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు వద్ద సభ నిర్వహించి అనంతరం ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించి ఏఓకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని వీఆర్ఏలకు పేస్కేల్ వారసులకు ఉద్యోగాలు అర్హత కలిగిన వీఆర్ఏలను ప్రమోషన్ ఇస్తామని మాట తప్పికాలయాపన చేస్తున్నారన్నారు. వీఆర్ఏల చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చి రెండు నెలలవుతున్న సమస్యలు పరిష్కరించకుండా కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే నిరవధిక సమ్మె పోరటానికి సిద్ధమవుతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విచారించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య, జిల్లా నాయకులు కొంపల్లి అశోక్, అశోక్, సాయి, ధర్మేందర్, సిద్ధన్న, సలేశ్వరం, శేఖర్, సాయి, యాదయ్య, శోభరాణి, జ్యోతి, కళాశాతి, బాలస్వామి, నిరంజన్, బంగారయ్య, ఖాసీం తదితరులు ఉన్నారు.

## షెడ్యూల్డ్ తెగల విద్యార్థుల విద్యాభ్యున్నతికి కృషి చేయాలి...

**జిల్లా షెడ్యూల్డ్ తెగల అధికారి అనిల్ ప్రకాష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు నైపుణ్యమైన భోజనం, విద్యార్థులకు అందించాలని ఎక్కువ మంది విద్యార్థులు వసతి గృహాల్లో ఉండేలా చూడాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్టీ వసతిగృహ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గిరిజన వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పించి విద్యనందించేందుకు అధిక ప్రాధాన్యత చూపుతోందని, అదే స్థాయిలో క్షేత్ర స్థాయిలో అధికారులు, విద్యార్థుల అభ్యున్నతికి పనిచేయాలని కోరారు. జిల్లాలో 24 వసతి గృహాల్లో 5626 మంది షెడ్యూల్డ్ తెగల విద్యార్థులు 5 పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో 650 మంది విద్యార్థులు ఇంటర్ నుంచి డిగ్రీ వరకు విద్యనందిస్తున్న గిరిజన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వసతి గృహాలకు పంపిణీ చేసే బియ్యం సరఫరాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించేలా డీఎం సివిల్ సప్లై కోరారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లై డీఎం బాలరాజు, సహాయ సంక్షేమ శాఖ అధికారి కమలాకర్‌రెడ్డి, ఏఓ పద్మ, సంక్షేమ వసతి గృహాల అధికారులు తదితరులు ఉన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డు అందుకున్న గౌతంరెడ్డి



**అయిజ,డిసెంబరు 16 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఉత్తనూరు గ్రామానికి చెందిన కీ.శే. తిరుమలరెడ్డి తనయుడు గౌతంరెడ్డి రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డు గురువారం హైదరాబాద్‌లోని రాజభవన్‌లో అందుకున్నారు. ఉత్తనూరు గ్రామంలో 2021 జనవరి 31వ తేదీన కీ.శే ఉత్తనూరు తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మెగా రక్తదాన శిబిరంలో 1550మందికి పైగా రక్తదానం చేయడం జరిగింది. పెద్ద ఎత్తున మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినందుకు ఉత్తమ సేవా అవార్డును ఉత్తనూరు తిరుమలరెడ్డి మరణానంతరం ఆయన తనయుడు పులకుర్తి గౌతమ్‌రెడ్డికి రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా సేవా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ సేవా అవార్డు రావడానికి కృషిచేసిన అయిజ మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పిఎసిఎస్ డైరెక్టర్లు, అయిజ పట్టణ కౌన్సిలర్లు సహకరించిన అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్తమ సేవా అవార్డు అందుకున్న గౌతంరెడ్డికి ప్రత్యేకంగా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డిఎండి తాహెర్ అభినందనలు తెలిపారు.

# సత్వర పరిష్కారానికి అధికారులందరు బాధ్యతగా కృషి చేయాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం...**

సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారినికి పోలీసు అధికారులందరు, న్యాయధికారులతో సమన్వయం పాటిస్తూ బాద్యతగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్ కేసులను పూర్తి స్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేసి డిస్పోజల్ చేయాలని సూచించారు. ఫోక్సో, ఎస్టీ, ఎస్సీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ లో ఉన్న సీసీ త్వరగా తీసుకోవాలని సూచించారు. కేసు నమోదు నుండి చార్జీషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని కేసుల్లో శిక్షల శాతం పెంచాలని అన్నారు. ఫోక్సో, ఎస్టీ, ఎస్సీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి ఛార్జీషీట్ దాఖలు చేయాలని, రైడీలు, కేడీలు, సస్పెక్ట్‌ల యొక్క కదలికలపై నిరంతరం నిఘుపెట్టాలని, ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని అన్నారు. సైబర్ నేరాల్లో త్వరితగతిన పరిశోధన పూర్తి చేయాలని అన్నారు. టార్గెట్ పెట్టుకొని పెండింగ్ ఉన్న కేసులను తగ్గించాలని అన్నారు. దొంగతనాల కేసుల్లో ప్రతి రోజు చేదన గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేదించాలని సూచించారు. ఈ పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని అన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమదు చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో డేటా ఎంట్రీ ప్రతి రోజు మానిటర్ చేయాలని సంబందింత ఎస్ఐ లకు సూచించారు. సీసీ కెమరాలను ప్రతి రోజు మానిటర్ చేయాలని పని చేయని సీసీ కెమరాలను వెంటనే బాగు చేయాలని సూచించారు. వర్టికల్ వారిగా ఎంట్రీ చేసిన డాటాను నోడల్ అధికారులు ప్రతి రోజు తనిఖీ చేసుకోవాలని క్వాలిటీ డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీలో, గోల్ క్లారితో ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో, పట్టణాలలో, ప్రజలకు ప్రజాప్రతినిధులకు, యువకులకు గ్రామాల వీపీఓ లు, పోలీసు అధజకారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు సీఐ రత్నం, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ జలెంధర్ రెడ్డి, వనపర్తి ఎస్ఐ యుగంధర్ రెడ్డి, వనపర్తి రూరల్ ఎస్ఐ చంద్రమోహన్, జిల్లాలోని ఎస్సైలు, సిబ్బంది, ఐటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాల్గొన్న పోలీసు అధికారులు

# మన్యంకొండ క్షేత్రాన్ని దివ్యక్షేత్రంగా మారుస్తాము..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**

అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. మన్యంకొండ పాలకవర్గం కూడా మన్యంకొండ దేవాలయ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని మంత్రి కోరారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో 6కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని, త్వరలోనే ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో ఆలయ కమిటి సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద దేవాలయం యాదాద్రిని నిర్మించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేయడం ద్వారా అనేక మంది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, అదేవిధంగా 10 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా 9800ల కోట్ల రూపాయలతో అమరరాజా కంపెనీతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, త్వరలోనే ఐటి టవర్ కూడా పూర్తి కానున్నట్లు తెలిపారు. హన్వాడలో ఫుడ్‌పార్కు, భూత్పూర్ నుండి చిన్నదర్పల్లి వరకు బైపాస్ రహదారి నిర్మాణం ఏర్పాటయితే పట్టణంలో వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని భవిష్యత్తులో పాలమూరు, రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద ఉన్న కరివెన, ఉదండపూర్ పూర్తయితే ఇక్కడ యువతకు ఇక్కడే ఉద్యోగాలు దొరికి భవిష్యత్తులో భరోసా, రక్షణ కలుగుతుందని తెలిపారు. పట్టణంతో పాటు, గ్రామాలలో రహదారులు, ఇతర మౌలిక వసతులను కల్పిస్తామని, జిల్లాను అన్ని రంగాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్‌కు వచ్చి ఉద్యోగం చేసుకునే విధంగా ఏర్పాటు చేస్తామని, కోయిల్‌సాగర్, ఉదండాపూర్, కరివెన రిజర్వాయర్లు పూర్తయితే అక్కడ ఫిస్‌కల్చర్, ప్రాన్ కల్చర్‌తో పాటు, బోటింగ్ వంటి సౌకర్యాలకు ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్‌చైర్మన్ కెసి నరసింహులు, మన్యంకొండ ఆలయ కమిటి పాలక మండలి సభ్యులు, లక్ష్మి నరసింహస్వామి దేవాలయ పాలకమండలి సభ్యులు హాజరయ్యారు.



మన్యంకొండ ఆలయ అభివృద్ధి గురించి అధికారులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుంది: జిల్లా కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి భాగం...**

కార్యక్రమం ద్వారా నిర్మించే పనులను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. తిమ్మాజిపల్లి గ్రామంలో ఎంపియుపిఎస్ పాఠశాల సందర్శించి పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా ఎన్ఆర్ఈజిఎస్ కింద పనులు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలకు కంపౌండ్‌వాల్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. గ్రామంలో యువకులు స్కూల్ ప్రొటెక్షన్ కమిటి ఏర్పాటు చేసుకుని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారిని కలెక్టర్ అభినందించారు. గతంలో 20మంది ఉన్న పాఠశాల విద్యార్థులు నేడు 140కి చేరుకోవడం పట్ల ప్రొటెక్షన్ కమిటి వారిని అభినందించారు. గతంలో 20 మంది ఉన్న పాఠశాల విద్యార్థులు నేడు 140కి చేరుకోవడం పట్ల ప్రొటెక్షన్ కమిటి వారిని అభనందించారు. విద్యార్థులు మెరుగైన విద్యను పొందడానికి ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తున్నదని తెలిపారు. అనంతరం రామాపురం జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇసుక లేనందున కంపౌండ్ వాల్ పనులు ఆగిపోయాయని కలెక్టర్‌కు హెచ్ఎం వివరించారు. క్రీడాప్రాంగణం ప్రారంభించాలని వాలీబాల్ నెట్ కట్టిక్రీడలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎంలను ఆదేశించారు. మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పిల్లలు 100 శాతం బడికి హాజరై 100 శాతం ఫలితాలు సాధించాలని తెలిపారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో జూలకల్లు గ్రామంపై సమీక్ష నిర్వహించి గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ దిబ్బగుంతలు ఉన్నందున ఈగలు, దోమలు వ్యాపిస్తాయని వెంటనే పరిశుభ్రం చేయించి రోడ్లను తయారు చేయాలన్నారు. పట్టణంలో హరితహారం కింద నాటిన మొక్కలు వాటి సంరక్షణ తదితర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేందుకు నాలు ఆటోలు ఉన్నాయని, 30 మంది సిబ్బంది పని చేస్తున్నారని కమిషన్ కలెక్టర్‌కు తెలిపారు. ఇంటింటికి వెళ్లి తడి,పొడి చెత్తను వేరు చేసే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టిఎస్‌బి పాస్ పర్మిషన్ ఇస్తున్నామని కమిషనర్ తెలపగా మేజర్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవ, ఎంపిపి , జడ్పీటిసి, మున్సిపల్ ఛైర్మన్, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి..

## పిచ్చి మొక్కలను తొలగించాలి.. డీఆర్‌డీఓ నరసింహులు..

**జల్లాఘణపురం,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సోలీపూర్, ఆగారం, గణపురం మండల కేంద్రంలో శుక్రవారం డీఆర్‌డీఓ నరసింహులు విస్తృతంగా పర్యటించి గ్రామాల అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సోలీపూర్ గ్రామంలో చెట్టుకు నీరు కార్యక్రమంలో పాల్గొని చెట్లను సంరక్షించాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. ఆగారం గ్రామంలో నర్సరీని సందర్శించి వనసేవకులకు సూచనలు చేశారు. నర్సరీలోని బెడ్లలో నాణ్యవంతమైన మట్టిని ఉంచాలని గ్రామస్తుల ఆకాంక్షల మేరకు మొక్కలను పెంచాలని అన్నారు. పూలమొక్కలు, పండ్ల మొక్కలకు ప్రాధాన్యత కల్పిస్తూ నర్సరీలో మొక్కలు పెంచాలని అన్నారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. మొక్కలు లేని స్థలంలో కొత్తగా మళ్లీ మొక్కలు నాటాలని ఆదేశించారు. ఓడీఎఫ్ పంలస్ నర్సరీ జీడీపీ ఉపాధి యాక్షన్ ప్లాన్ మొక్కలకు నీరు పోయడం ఉపాధి హామీ గుడ్ గవర్నెన్స్ పై ఏడు రిజిస్టర్ల నిర్వహణ వర్క్ ఫైల్ బోర్డులు ఏర్పాటు జాబ్ కార్డు అప్లికేషన్ వాచ్ అండ్ వర్డ్‌రీ ప్లాంటేషన్ విడింగ్ పీపీపీ యాప్ డౌన్‌లోడింగ్ తదితర అంశాలపై మండల పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఉపాధిహామీ కూలీల వ్యవహారంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రికార్డు నమోదు సక్రమంగా చేయాలని అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆకారం గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు ఆలస్యం కావడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో క్రీణా ప్రాంగణాన్ని పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ కుమార్, ఏపీఓ సత్యనారణ, పంచాయితీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



ఆగారం గ్రామంలో నర్సరీ మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్డీఓ

# మండల యాదవ సంఘం కొత్త కమిటి ఎన్నిక

**ఇటిక్యాల,డిసెంబరు 16 ప్రభాతవార్త :** మండల యాదవ సంఘం కొత్త కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తాలూకా అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని జింకలపల్లి గ్రామ స్టేజీ దగ్గర సమావేశం కాగా ఈ సమావేశానికి అచల భారత యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ మహేష్ యాదవ్, అలంపూర్ తాలూకా భారత యాదవ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వీరి సమక్షంలోనే మండల కొత్త కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఇటిక్యాల మండల యాదవ సంఘం మండల అధ్యక్షులుగా వెంకటేష్‌యాదవ్, మండల ఉపాధ్యక్షులుగా తిమ్మగురుడు యాదవ్, కార్యదర్శులుగా నారాయణ, ప్రచార కార్యదర్శిగా సతీష్ యాదవ్, కోశాధికారిగా గోవిందు యాదవ్, కార్యవర్గ సభ్యులుగా వెంకటకృష్ణ యాదవ్, శ్రీరామ్ యాదవ్, రాజేష్‌యాదవ్, మద్దిలేటి యాదవ్, రాజు యాదవ్, గోవర్ధన్ యాదవ్, సంజన యాదవ్, రాముడు యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కమిటి ఎన్నికకు జిల్లా యాదవ సేన అధ్యక్షులు నాగేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి మధు యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు మద్దిలేటి యాదవ్, నరసింహులు యాదవ్, బడేసాబ్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షున్ని పూలమాలతో ఘనంగా సత్కరించారు. కమిటి ఎంపికకు మండలం నుండి అన్ని గ్రామాల నుంచి యాదవ సోదరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షునిన పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కమిటి ఎంపికకు మండలం నుండి అన్ని గ్రామాల నుంచి యాదవ సోదరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



మండల యాదవ సంఘం కొత్త కమిటి సభ్యులు

## చిన్నపిల్లల ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మొదటి పేజీ తరువాయి భాగం...**

డాక్టర్‌లు రాసిచ్చే మందుల వివరాలు, వారికి రక్త పరీక్షలు ఎక్కడ నిర్వహించడం జరుగుతుందనే విషయాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకుని రావాలని డాక్టర్‌లను ఆదేశించారు. నీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని మిషన్ భగీరథ ద్వారా ఆసుపత్రికి నీటిని అందిస్తున్నారన్నారు. వైద్య సేవలకు ఇంకా డాక్టర్లు అవసరమని జిల్లా కలెక్టర్‌ను సూపరింటెండెంట్ కోరారు. పిడియట్రిషణ్ డాక్టర్‌ల వివరాలను తెలుసుకున్నారు. అక్కడికి వచ్చిన పేషంట్‌లను వైద్యులు అందించే సేవలపై వారితో మాట్లాడి వైద్య సేవలు మంచిగా ఉన్నాయని అన్నారు. వచ్చిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లకు కలెక్టర్ సూచించారు. తనిఖీ సమయంలో సూపరింటెండెంట్ డా. రంజిత్, డా.క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాకు 4బంగారు పథకాలు..

**మొదటి పేజీ తరువాయి భాగం...**

కలెక్టర్ రెవెన్యూ డి.వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈఓ ఎస్.వెంకట్ రెడ్డి, కొత్తకోట మాజీ తహసిల్దార్ ఎం.వెంకటేశ్వర్లు లు బంగారు పథకాలు అందుకోవడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మెన్ ఖాజా కుతుబ్బుద్దీన్, వైస్ చైర్మెన్ మహ్మద్, అమర్, వైస్ చైర్మెన్ సయ్యద్ కలాం పాష, జిల్లా కోఆర్డినేటర్ ఆర్.రాజేందర్ కుమార్‌లు సేవా పథకాలు సాధించడం జరిగిందని ఆమె తెలిపారు. బంగారు పథకాలను, ట్రోఫిని రాష్ట్ర గవర్నర్ డా.తమిళసై సౌందర్య రాజన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని ఆమె సూచించారు. రెడ్ క్రాస్ ద్వారా బంగారు సేవా పథకాలు సాధించిన వారందరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మెన్ అజయ్ మిశ్రా, ఎటిజీఎస్ మదన్ మోహన్, కోటిరెడ్డి, రెడ్‌క్రాస్‌చైర్మెన్ కాజాకుతుబుద్దీన్, వైస్ చైర్మెన్ మహ్మద్ అమర్, సయ్యం కలాం పాషా, కోఆర్డినేటర్ రాజేందర్ కుమార్, రెడ్ క్రాస్ పాలకవర్గం సభ్యులు జెఎం మిడెక్, గొన్నూరుయాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం ..

**మొదటి పేజీ తరువాయి భాగం...**



నిలిచేందుకు, ఆడపిల్లల కళ్యాణానికి, నిరుపేదల వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తున్నదని ఆయన అన్నారు. ఈ సంద ర్భంగా రూ.2,32,26,912 ల విలువగల 232 కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను రూ.64,28,500 ల విలువగల 205, సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని ఆయన అన్నారు. అనంతరం లబ్దిదారులతో కలిసి మంత్రి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రామాభివృద్ధికి కృషి చేస్తా...

**మొదటి పేజీ తరువాయి భాగం...**

అద్భుతమైన అభివృద్ధి జరుగుతుందని, అందుకు తోడ్పాటుగా ఎమ్మెల్యే ప్రత్యేక నిధులను కేటాయించి కల్వకుర్తి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ పట్టణ పరిధిలో వార్డుల్లో వివిధ రకాల అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అలాగే వివిధ వార్డుల్లో చేపడుతున్న పనులకు అనుగుణంగా అన్ని వార్డుల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నిధుల ద్వారా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, కమీషనర్ రాజకుమారి, ఏఈ శివకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 48 గంటల వంట వార్పు కార్యక్రమం విజయవంతం..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

48గంటల వంట వార్పు కార్యక్రమం నిర్వమించి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సంబందించిన అధికారికి వినతిపత్రం అందివ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమానికి మాజీ మంత్రి చిన్నారెడ్డి, సంపూర్ణంగా మద్దతు ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సీఐటీయు జిల్లా కార్యదర్శి పి.శ్రీహరి, ఎస్.రాము, జిల్లా నాయకులు నందిమల్ల రాములు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు దేవమ్మ, గిరిజ, బాలామణి, లక్ష్మీ దేవమ్మ, తస్యమ్మ, శాంతమ్మ, సుజాత, వనపర్తి జిల్లాలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డిని కలిసిన మంద శ్రీనాథ్

**ఇటిక్యాల,డిసెంబరు 16 ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి మనుమడు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి వారం రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీని వీడి ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో భారత్ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈసందర్భంగా శుక్రవారం అలంపూర్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్ హైదరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అలంపూర్ నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం చర్చించారు.

# బీసీలపై వివక్ష చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం

## - బీసీల డిమాండ్ల సాధనకై చలో ఢిల్లీకి తరలిరండి: బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

**కల్వకుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** బీసీల డిమాండ్ల సాధనకై ఈ నెల 19,20,21 తేదీల్లో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు శశికుమార్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీల చలో ఢిల్లీ గోడ పత్రికను బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, బీసీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుగేంధర్‌గౌడ్ మాట్లాడుతూ బీసీ జనగణన నిర్వహించేది లేదని, కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఆఫిడవిట్ దాఖలు చేయడాన్ని దేశంలోని బీసీలంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కూడా బీజేపీ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. బీసీ కులగణన చేయకపోవడం మూలంగా హక్కులను కోల్పోవడమే కాకుండా రిజర్వేషన్లు కూడా అందడం లేదన్నారు. 60శాతం బీసీ జనాభా ఉంటే కేవలం 25శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీల డిమాండ్ల సాధన కోసం బీసీ పొలిటికల్ జేఏసీ చేస్తున్న పోరాటంలో పార్టీలకతీతంగా బీసీ ప్రజా ప్రతినిధులు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో బీసీ నాయకులు పెద్దయ్యయాదవ్, గిరి పర్వతాలుగౌడ్, తాళ్ల పాండుగౌడ్, పుట్ట శేఖర్, సదానందంగౌడ్, శేఖర్‌గౌడ్, లక్ష్మయ్య, బాలకృష్ణ, అంజి, పరుశురాం ఉన్నారు.



బీసీల చలో ఢిల్లీ గోడ పత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

## స్నేహితురాలికి అండగా నిలిచిన తోటిమిత్రులు



ఉప్పునుంతలలో స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేస్తున్న తోటిమిత్రులు

**ఉప్పునుంతల,డిసెంబరు 16 ప్రభాతవార్త:** పాఠశాలలో చదువుకున్నప్పుడే మిత్రులని భావించి ఎల్లప్పుడు అండగా నిలుస్తామనే నిజం ఉప్పునుంతలలో చోటు చేసుకుంది. మండల కేంద్రమైన ఉప్పునుంతల హైస్కూల్‌లో 2004, 2005లో చదువుకున్న 10వ తరగతికి చెందిన తోటిమిత్రులు ఆ బ్యాచ్‌కు చెందిన స్నేహితురాలు వర్ల పద్మ ఆమె భర్త మొగులాలు ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందాడు. భర్తను కోల్పోయి పిల్లల భారం మోయలేని పరిస్థితిలో ఉన్న సమయంలో పద్మతో పాటు 10వ తరగతికి చెందిన మిత్రులు నీకు మేము అండగా నిలుస్తామని భరోసా కల్పించి రూ.62 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఇలాంటి మిత్రులు ఇలా నాకు సహాయం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. బాల్య మిత్రులు ఇలాంటి సమయంలో తోటి స్నేహితులను ఆపద సమయంలో ఆదుకోవడం పట్ల బంధువులు వారిని అభినందించారు. అదే విధంగా ఒకే స్కూల్‌లో చదువుకోకపోయనప్పటికి ఆపద సమయంలో ఆదుకోవడమే తమ లక్ష్యంగాఎండి రఫిరూ.7500, అరుణ్‌రెడ్డి రూ.2500ల ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో వర్ల పద్మకు ఎలాంటి ఆపద వచ్చినా తాము సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. సహాయం అందించిన వారిలో పెద్దిరెడ్డి, మహేష్‌రెడ్డి, ఎండి రఫీ, ఎల్లయ్య యాదవ్, వర్ల బాలస్వామి,చిన్నజంగయ్య,మేడమోని బాలయ్య, వెంకటేష్‌గౌడ్, సైదులు, వెంకటయ్య, జానయ్య,నాగరాజు, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

## డ్రమ్ సీడర్ సేద్యంతో అధిక లాభాలు



దాసర్లపల్లిలో డ్రమ్‌సీడర్స్ సేద్యంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారిణి

**ఉప్పునుంతల,డిసెంబరు 16 ప్రభాతవార్త:** రైతులు డ్రమ్ సీడర్ సేద్యం చేస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందవచ్చని మండల వ్యవసాయాధికారిణి సునిత రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో డ్రమ్ సీడర్ సేద్యంపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాల గురించి వివరించారు. డ్రమ్ సీడర్స్ జిల్లాలో ప్రైవేట్ ప్రాజెక్టు కింద 40 గ్రామాలను ఎంపికచేయగా వాటిలో దాసర్లపల్లి గ్రామం ఎంపిక కావడం జరిగిందని ఈ సేద్యంతో కూలీల ఖర్చు తగ్గుతుందని ఆమె సూచించారు. ప్రస్తుతం దాసర్లపల్లి గ్రామానికి నాలుగు డ్రమ్ సీడర్లు వచ్చాయని కావాల్సిన రైతులు రోజుకు రూ200లు అద్దె చెల్లించి వినియోగించుకోవాలని ఆమె రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎఓతో పాటు సర్పంచ్ స్వర్ణలత, ఉప సర్పంచ్ రాజిరెడ్డి,మండలవిస్తీర్ణాధికారిణిసువర్ణ, రైతులు శ్యామల్‌రెడ్డి, లింగమయ్య,రవిందర్‌రెడ్డిలు ఉన్నారు.

## ఉప్పునుంతల హైస్కూల్‌లో ప్యానల్ తనిఖీ



ఉప్పునుంతల హైస్కూల్‌లో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ప్యానల్ తనిఖీ బృందం

**ఉప్పునుంతల,డిసెంబరు 16 ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్యానల్ తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించారు. ప్యానల్ తనిఖీ బృందం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి గెజిటెడ్ హెచ్ఎం, అర్జునయ్య గెజిటెడ్ హెచ్ఎంలు పాఠశాలను తరగతి గదులు, పరీక్ష విధానంపై అకాడమి క్యాలెండర్ ప్రకారం పరిశీలించారు. మూల్యాంకనంపై విద్యార్థుల బాధ్యత, పాఠ్య బోధనపై వారు పరిశీలించారు. పాఠశాలకు వచ్చిన నిధులు తదితర రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి జంగయ్యయాదవ్

**కల్వకుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి, జూపల్లి మాజీ గ్రామ సర్పంచ్ కీ॥శే॥ నకినమోని జంగయ్యయాదవ్ అని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. చారకొండ మండలం జూపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ నకినమోని జంగయ్యయాదవ్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆవిష్కరించిన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి, కాలంతో పరిగెత్తి, విరామమెరుగని విక్రమార్కుడిలా పనిచేసి గ్రామాభివృద్ధిలో పాలు పంచుకున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బక్కమ్మ, బీఆర్ఎస్‌మండలవర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యులు సలీం,పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్,బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు ఎండీ. సిరాజ్,నాయకులు దేవేందర్, శ్రీరాములు, రాజుయాదవ్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



## కొనసాగుతున్న అన్నదాత ఆత్మీయ సంబరాలు

**మల్దకల్, డిసెంబరు 16 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలో మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీస్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా అన్నదాతల ఆత్మీయ సంబరాలను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ముఖ్య అతిథిగా ఎంపిపి రాజారెడ్డి చేతుల మీదుగా మూడవ రోజు కొనసాగుతున్న రైతు సంబరాలను వృషభాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. వృషభరాజుల యజమానులను ఎంపిపి రాజారెడ్డిచే శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఎంపిపి వై. రాజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ ప్రజలకు అన్నంపెట్టే రైతు పరబ్రహ్మగా బిఆర్ఎస్‌తో దేశంలోని రైతులకు రైతురాజ్యం రావాలని కృషిచేస్తూ ఆంగ్లీబార్ కిసాన్‌కా సర్కార్ అనే నినాదంతో సీఎం కెసిఆర్ ఢిల్లీలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం నడిగడ్డ ప్రాంతంలో రైతు సంబరాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఎంతో అంగరంగ వైభవంగా రైతులు సంబరాలలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ రైతు సంబరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జాతర సందర్భంగా జరుగుతున్న రైతుసంబరాలు పాల్గొన్న ప్రతి ఒక్కరు గెలుపోటములనుసహజంగా తీసుకోవాలని కోరారు. తిమ్మప్పస్వామి ఆశీస్సులతో రైతులకు పాడిపంటలు బాగా పండాలని, రైతులు ఆరోగ్యంగా నిండు నూరేళ్ల జీవించాలని ఎంపిపి రాజారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకోబ్, ఉపసర్పంచ్ సికిన మల్దకల్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటన్న,కో ఆప్షన్ మెంబర్ హైదర్‌పాషా, టిఆర్ఎస్‌మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చక్రధర్‌రెడ్డి, తూంకృష్ణారెడ్డి, కొత్తింటి జయమ్మ నారాయణ, నరెందర్, మధు, పరుష, ప్రభాకర్, నారాయణ, జమ్మన్న, శేషాద్రినాయుడు, కార్యకర్తలు, నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



వృషభరాజుల బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

## జాతరలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అమోఘం

**మల్దకల్,డిసెంబరు16 ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్ద కల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 వాలంటీర్లు మల్దకల్ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు చేసిన సేవలు అమోఘం, అభినందనీయమని స్థానిక నాయకులు, ప్రజలు కొనియాడారు.ఈ సందర్భగా మల్దకల్ జాతరలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ రకాల సేవలు గత 15 సంవత్సరాల నుండి కొనసాగి స్తున్నారు. ముఖ్యంగా గుడి ప్రాంగణంలో భక్తులు క్యూలైన్‌లో దర్శనానికి వెళ్లేటట్లు, గర్భగుడిలో తోపులాడకుండాదర్శనం ప్రశాంతంగా చేసు కునేలా భక్తులకు సేవలు చేస్తూ ఉంటారు. అదేవిధంగా అన్నదానం ప్రాంగణంలో భక్తులకు భోజనాలు వడ్డించడం,జాతరలో తప్పిపోయిన పిల్లలను పోలీసు వారి సహాయంతో తల్లిదండ్రుల దగ్గరకు చేర్చడం అదే విధంగా వృద్ధులకు, చంటిపిల్లల తల్లులకు నేరుగా స్వామివారి దర్శనం చేయిం చడం, కోనేరు ప్రాంగణంలోకి భక్తులు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకు నేలా సూచనలు చేస్తుంటారు. అదేవిధంగా పోలీసు వారికి సహకరిస్తూ ట్రాఫిక్‌ను నియంత్రించడం,కళ్యాణం,రథోత్సవం సమయంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా తగు ఏర్పాట్లు చేయడం, జాతరలో అనుమానిత వ్య క్తులు కనిపిస్తే పోలీసు వారికి తెలియజేయడం మొదలగు అన్ని కార్య క్రమాలలో భక్తులకు సేవలందిస్తూ గతకొన్ని సంవత్సరాల నుండి స్థానిక నాయకులు,ప్రజలు ముఖ్యంగా ఆలయ ఛైర్మన్, ముఖ్య కార్య నిర్వహణాధికారి పోలీసు వారిచేత కూడా మన్ననలు పొందుతున్నారు. దాదాపు 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,ఇద్దరు ప్రోగ్రాంఆఫీసర్లు రామాంజనేయులుగౌడ్, నర్సింలు, కళాశాల అధ్యాపకులు వీరి వెంటఉంటూ పర్యవేక్షిస్తూ ఉంటారు. మల్దకల్ బ్రహ్మోత్సవాలలో సేవ చేసిన వాలం టీర్లను ప్రోగ్రాం ఆఫీసర్లను కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ లింగం అభినందించారు.



బ్రహ్మోత్సవాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**కల్వకుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** మిషన్ భగీరథ కార్మికుల శ్రమను దోచుకుంటున్న మెగా కంపెనీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి...మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులను నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వకుండా మెగా కంపెనీ నిలువు దోపిడికి గురిచేస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేయడంలో కార్మికుల పాత్ర కీలకమని, అలాంటి కార్మికుల బాగోగులు చూసే బాధ్యత ప్రభుత్వం మెగా కంపెనీపై ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలో జేఏసీ ఆధ్వర్యంలో అనేక రూపాల్లో ఆందోళనలు, వినతి పత్రాలు ఉన్నతాధికారుల ముందు చర్చలు నిర్వహించినప్పటికి వారి సమస్య పరిష్కారం కానందున అర్ధరాతి నుంచి పంపు ఆపరేటర్లు, వాటర్ లైన్‌మెన్, గార్డెన్ వర్కర్స్ విధులు బహిష్కరించి సమ్మె చేపట్టారు.సమ్మెలో భాగంగా కల్వకుర్తి మిషన్ భగీరథ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఆందోళన తీవ్ర చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులు ఎల్లూరు రిజర్వాయర్ ప్రధాన కార్యాలయం బయలుదేరి వెళ్ళారు.కార్యక్రమంలో భగీరథ కార్మికసంఘం జిల్లా నాయకులు అంజయ్య, ఆయా మండలాల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీధర్, శ్రీకాంత్, రాముడు,మహేష్, హైమంత్, హరీష్, శ్రీకాంత్, సుమన్, లక్ష్మణ్, శ్రీను, కుమార్, ఆపరేటర్ అంజి, శివుడు, మహిళలు తదితరులు ఉందన్నారు.



మిషన్ భగీరథ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గండీడ్,డిసెంబరు 16 ప్రభాతవార్త:** మహ్మదాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి రూ. 24,02784ల కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడ లేనటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమేనని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అనే దిశగా మా ఉద్యమ నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని తెలిపారు. రైతుబంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ ఆసరా పెన్షన్లు కెసిఆర్ కిట్, మన ఊరు మనబడి మిషన్ భగీరథ మిషన్ కాకతీయ వంటి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో ఏ గడప గడపకు వెళ్లినా సంక్షేమ పథకాలు అందని వ్యక్తి లేదని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.

**జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి**

మండలానికి ఇంతకుముందే జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం కానీ రాష్ట్ర ఏర్పాటు మండలాల ఏర్పాటు పలు కారణాల వల్ల వీలు కాలేకపోయిందని కానీ ప్రస్తుతం జూనియర్ కళాశాల ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రాబోయే రోజుల్లో జూనియర్ కళాశాల ఏర్పాటులో తనవంతు కృషి ఉంటుందని అలాగే జూనియర్ కళాశాల తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని ఉర్దూమీడియం ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు పాఠశాల ప్రహరీ నిర్మాణం కిచెన్‌షెడ్ అదనపు తరగతి గదుల నిర్మాణం రెండవ విడత మన ఊరు మనబడి కార్యక్రమంలో నిధులు కేటాయించి కల్పిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల అలాగే రెగ్యులర్ ఉపాధ్యాయుల కొరత తీరుస్తానని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని అన్నారు. కార్యక్రమంలో మహ్మదాబాద్ మండల తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ రూపేందర్‌రెడ్డి,గండీడ్ మండల తహసిల్దార్ జ్యోతి,ఆర్ఐ యాదయ్య, సర్పంచ్‌లుపార్వతమ్మ, రాజేశ్వర్, వెంకట్రాంరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డిలతో పాటు ఎంపిటిసిలు, పార్టీ సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గిరిధర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గిరిమోని లక్ష్మినారాయణ, కిష్టయ్యతో పాటు పలు గ్రామాల పార్టీనాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా గంగన్న యాదవ్

**కోయిల్‌కొండ,డిసెంబరు 16 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులుగా కోయిల్‌కొండ మండలం, మణికొండ గ్రామ సర్పంచ్ గంగన్న యాదవ్, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకముంచి నన్ను జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసిన జిల్లా బిజెపి నాయకత్వానికి , రాష్ట్ర బిజెపి నేతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. బిజెపి పార్టీని నారాయణపేట నియోజకవర్గంలో బలోపేతంచేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన గంగన్న యాదవ్‌కు కోయిల్‌కొండ మండల బిజెపి శ్రేణులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల బిజెపి నేతలు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



:లబ్దిదారులకు చెక్కు అందిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్16 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన తుంగ శ్రీను తండ్రి నాగన్న కి ఆపరేషన్ కావడం జరిగింది. ఇట్టి విషయాన్ని మంత్రి దృష్టికి టీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో రూ.38వేల చెక్కును మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా శ్రీను అందుకున్నారు. అలాగే పెద్ద మునగల్ చేడ్ గ్రామానికి చెందిన పి.చంద్రకళ భర్త పి.నవాద్ రెడ్డి కి కళ్యాణలక్ష్మీ ద్వారా వచ్చిన రూ.1లక్ష 116 చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యేక వృత్తి విద్య శిక్షణ తరగతులను పరిశీలించిన ప్రిన్సిపాల్



వృత్తి విద్య కోర్సును పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్16, ప్రభాతవార్త:** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విద్యార్థులకు ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు ఆన్‌జాబ్ ట్రైనింగ్ చేయడానికి ఒకేషనల్ విద్యార్థులకు ఫీల్డ్ వర్క్‌పైకి ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి తీసుకెళ్లారు. కల్వకుర్తి పట్టణంలోని వివిధ ఎలక్ట్రానిక్, బోర్వెల్, ఫ్రిడ్జ్ మెకానిక్ షాపుల వద్ద వాళ్లు పనిచేస్తున్న విధానాన్ని విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి పరీక్షించారు. విద్యార్థులు చక్కగా చదవడంతో పాటు ప్రాక్టికల్‌గా ఫీల్డ్ వద్దకు వెళ్లి పని నేర్చుకునే విధానాన్ని చూసి ప్రిన్సిపాల్ ఆనందం వ్యక్తం చేశారు. ఒకేషనల్ కోర్సు ద్వారా విద్యార్థులు స్వయంగా తమ కాళ్లపైతాము నిలబడే విధంగావృత్తి విద్య కోర్సుల్లో నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు సదానందంగౌడ్,మల్లేష్, బాలరాజు, ఒకేషనల్ డిపార్ట్‌మెంట్ రమకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, నయీమ్, గిరిబాబు తదితరులు ఉన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న కలాం పాష



**అమరచింత,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** ఇండియన్‌రెడ్‌క్రాస్ సోషటిక్ సేవలుఅందిస్తున్న అమరచింత పట్టణానికి చెందిన కలాం పాష సేవలను గుర్తించి ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజ్ భవన్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్‌చేతుల మీదుగా కలాంపాష కు రాష్ట్ర ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.అమరచింత వాసికలాంపాషా అవార్డు అందుకున్నా సందర్భంగా అమరచింత మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ నాగభూషణంగౌడ్, సర్దార్ బేగ్, అలీ హర్షం వ్యక్తం చేశారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రైతు సంఘం జిల్లా కార్యదర్శి



రైతులతో మాట్లాడుతున్న పరమేశ్వరాచారి

**వనపర్తి రూరల్,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలోని ఐకెపీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరమేశ్వరాచారి మాట్లాడుతూ రైతులు సుమారు 15రోజుల నుంచి వడ్లు సెంటర్లకు తీసుకొచ్చి ఆరబెట్టే క్రమంలో అకాల వర్షాలు పడడం వలన రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం రైతులకు కొనుగోలు సెంటర్ల దగ్గర కవర్లు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతి రైతు భూముల దగ్గర కల్లాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం పూర్తి బాద్యత తీసుకొని కల్లాల ఏర్పాటు చేయాలని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేనిపక్షంలో రైతులను పెద్దఎత్తున సమకూర్చి ధర్నా చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో రైతులు వెంకటయ్య, శాంతమ్మ, నారమ్మ,గోవిందమ్మ, కల్పన,వరలక్ష్మీ, చంద్రకళ, పాల్గొన్నారు.

## వీఆర్‌ఏలకు అదనపు బాధ్యతలు తొలగించాలి

**అమరచింత,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** వీఆర్‌ఏలకు జాబ్ చార్జ్‌లకు అనుగుణంగా అధికారులు పని చేప్పాలని వీఆర్‌ఏలకు అదనంగా బాధ్యతలు తొలగించాలని వీఆర్‌ఏ మండల అధ్యక్షుల మహిమూద్, మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్‌ఏ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లాలో వీఆర్‌ఏ సురేందర్ మృతికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీఆర్‌ఏ లకు జాబ్ చార్జ్ ప్రకారం విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వ అతిథి గృహాలకు కాపలా ఉండడానికి ఉపయోగిస్తున్నారని సురేందర్ రాత్రి వేళలో డ్యూటీ ముగించుకొని ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగి మరణించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్‌ఏ సురేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ లు పాల్గొన్నారు.



## భారత్‌జోడోయాత్ర చారిత్రాత్మకం: జిల్లా డిసిసి అధ్యక్షుడు

**దేవరకద్ర,డిసెంబరు 16 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర చారిత్రాత్మకమని జిల్లా డిసిసి అధ్యక్షుడు జి.మధుసూధన్‌రెడ్డి(జియంఆర్)అన్నారు. శుక్ర వారం ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడోయాత్ర శుక్రవారం నాటికి 8 రాష్ట్రాలు,2800 కిలోమీటర్లు,100 రోజుల్లో పూర్తయిదన్నారు.నిరుద్యోగులకు భరోస కల్పించే దుకు.ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా,దేశప్రజలను ఐక్యం చేయడానికి,దేశప్రజలకష్టాలు తెలుసుకోవడా నికి రాహుల్‌గాంధీ ఈ యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ యాత్రలో ప్రతిరోజు రాహుల్‌గాంధీ 28 కిలోమీటర్లు చొప్పున వీరుడిలా విజయవంతం పూర్తి చేశారన్నారు.

## విశ్రాంత ఉద్యోగి దంపతుల ఉదారత

**దేవరకద్ర,డిసెంబరు 16 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి,సామాజిక వేత్త వడ్లబ్రహ్మయ్య,వడ్లవిమల దంపతుల తమ సొంత ఖర్చులతో శుక్రవారం రూ.30వేల విలువైన స్మార్ట్ టివిని స్థానిక ప్రాథమిక పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ దంపతులు మాట్లాడుతూ విధ్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువాలన్నారు. అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు.క్రమశిక్షణతోవిధ్యనభ్యసించాలన్నారు.అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సునాయసంగా చేరుకొంటారన్నారు. ప్రభుత్వపాఠశాలలో విధ్యనభ్యసిస్తున్న విధ్యార్థుల కు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారమందించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఉపాధ్యాయులను ఆ దంపతులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు టివిని అందజేసిన దాతలకు పాఠశాల తరుపున ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడు అశ్విని చంద్రశేఖర్ ప్రసం గిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్మార్ట్ టివిని అంజేసి తడిన ప్రోత్సాహం అందించిన దంపతులను ప్రతి ఒక్కరూ స్పూరిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆ దంప తులను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులుజి.వెంకటేశ్వర్లు,ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మురళీధర్,ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్,బాసిద్,కల్పన,రజియాబేగం,శ్రీనివాస్‌గౌడ్,అంజనేయులు,నాల్గవ తరగతి ఉద్యో గుల సంఘం రాష్ట్ర నాయకుడు అహ్మద్‌బిన్ ఇషాక్,విధ్యావాలంటీర్లు వెంకట్‌రాములు,వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన సిరమోని లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని టీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాల్‌నాయక్ రూ.4వేలు, తారాసింగ్ రూ1500లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు భుజంగం, సురేందర్, చంద్రు, మోత్యా, నిరంజన్, చిరంజీవితో పాటు తదితరులు ఉన్నారు.

## మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ డబ్బు వెంటనే చెల్లించాలి

### భారతీయ జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి.కళావతమ్మ

**వనపర్తి టౌన్,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో మహిళా సంఘాలకు నాలుగేళ్లగా పెండింగ్‌లో ఉన్న కోట్ల రూపాయల వడ్డీ రాయితీ డబ్బు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భారతీయ జాతీ య మహిళా సమాఖ్య జిల్లా అద్యక్షురాలు పి.కళావతమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో 6115 మహిళా సంఘాలు ఉన్నాయని రూ.251.70కోట్లు బ్యాంకుల నుంచి రుణం పొందాయని అన్నారు. బ్యాంకు లింకేజీ, శ్రీనిధి కొంద పొందిన రుణంతో స్వయం ఉపాధి పథకాలను చేపట్టి ఆర్థిక స్వయం శక్తి సాధిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. బ్యాంకు రుణాలను మహిళా సంఘాలు సకాలంలో ప్రతి ఏటా వడ్డీతో సహా చెల్లించగా మహిలలు బ్యాంకులకు చెల్లించిన వడ్డీ డబ్బు ప్రభుత్వం తిరిగి మహిలా సంఘాల ఖాతాలో జమ చేసేదని తెలిపారు. వడ్డీ రాయితీగల రుణం కావడంతో తీసుకునేందుకు ఉత్సాహం చూపేవారు గత నాలుగేళ్లగా ప్రభుత్వం వడ్డీ రాయితీ నగదు చెల్లించకుండా బకాయి పెట్టిందని అన్నారు. ఫలితంగా వడ్డీ గల రుణాలకై మహిళలకు ఆసక్తి తగ్గిందని అన్నారు. అయితే ఈ ఏడు అక్టోబర్‌లో లక్ష్యం రూ.305.80 కోట్లకు పెంచిదని అన్నారు.వడ్డీరాయితీ లేని అప్పుపై మహిళలు ఆసక్తి చూపడం లేదని అన్నారు. రూ.30 5.80కోట్ల రుణ లక్ష్యం చేరాలంటే గత నాలుగేళ్లగా పెండింగ్ లో ఉన్న కోట్ల రూపాయల వడ్డీ రాయితీ నగదు చెల్కలంచాలని డిమాండ్ చేశారు. మహిళా ప్రగతికి చేయూత ఇవ్వాలని కోరారు.

## సాంకేతిక విద్యతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** శాస్త్రీయ సాంకేతిక విద్యతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చుని గుజరాత్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.బి.ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం వనపర్తి పీజీ కళాశాలలో రీసెర్చ్ మెథడాలజీ ఇన్ కెమిస్ట్రీ అండ్ ప్రాస్పెక్ట్స్ అనే అంశంపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసిం చడానికి శాస్త్రీయ సాంకేతికతతో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం పై ఆయన పలు సూచనలు చేశారు. కెమిస్ట్రీ విభాగంలో విద్యార్థులకు గ్రీన్ కెమిస్ట్రీ విభాగంలో విద్యార్థులకు గ్రీన్ కెమిస్ట్రీ, నేచు రల్ ప్రొడక్ట్స్ అనే అంశాలపై చక్కటి అవగాహన కల్పించారు. అనంతరం ఆయనను పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా.ఎల్.బి లక్ష్మీకాంథ్ రాథోడ్, ఓఎస్‌డీ డా.మధుసూదన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.జయపాల్ రెడ్డి లు ఆయనకు శాలువా పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి ఎం.ప్రదీప్, డా.రాముడు, డా.భగవంతు రెడ్డి, రాఘవేంద్ర ప్రసాద్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**పెబ్బేరు,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వన పర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెబ్బేరు మండలంలోని పలు గ్రామాల లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. పెబ్బేరు కు చెందిన జయమ్మ రూ.22వేలు, రంగి రూ.39వేలు, సుజాత రూ.18,500, భానుప్రకాష్ రూ.14వేలు, భాగ్యమ్మ రూ.6వేలు, రాములు రూ.15వేలు, తిరుపతయ్య రూ.50వేలు, శంకరమ్మ రూ.1లక్ష10వేలు, చంద్రకాంత్ రూ.15వేలు, రాముడు రూ.60వేలు, ఈశ్వరమ్మ లకు కళ్యాణ లక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి కి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు గొవిందు నాయుడు, జూడం వెంకటేష్, గట్టయ్య, వనం రాములు, ఎండి ముస్తాక్ తదితరులలు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రం సీడర్ విధానంపై రైతులకు అవగాహన

**పెబ్బేరు,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** డ్రం సీడర్ విధానంలో వరి సాగు చేస్తే అధిక ప్రయోజనాలు పొందవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం రామాపురం గ్రామంలో రైతులకు డ్రం సీడర్ పై అవగాహన కల్పించారు. డ్రం సీడర్ తో విత్తనాలు వేస్తే కూలీ ఖర్చు తగ్గడమే కాకుండా ఎరువుల వినియోగం కలుపు నివారణకు సులువు అవుతుందని, గాలి వెలుతురు సరిగ్గా తగలడంతో దిగుబడి కూడా పెరుగుతుందని అవగాహన కల్పించారు. సుడి దోమ, చీడపీడలను కూడా నివారించుకోవచ్చని రైతు సోదరులకు తెలియజేయడం జరిగింది. కార్య క్రమంలో సర్పంచ్ బసవరాజు, మహేశ్వర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఆంజనేయులు, పంచాయితీ కార్యదర్శి వినేష్,గౌనికాడి గట్టయ్య, మన్యం,కారెడ్డి శేఖర్ రెడ్డి పరమన్న, పుల్లయ్య, బాలమ్మ, గొల్ల బీసన్న, కావలికారు పుట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా సాగిన సర్వసభ్య సమావేశం

**అయిజ,డిసెంబరు 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. ముందుగా ఎంపిపి నాగేశ్వ ర్‌రెడ్డి అధ్యక్షతన ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు ఆయా శాఖల అధికారులు సమావేశానికి హాజ య్యారు. ఇందులో భాగంగా ఆయా శాఖలపై అధికారులు నివేదికలు చదివి వినిపించారు. ప్రధా నంగా భూ సమస్యలపై సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్క రించేందుకై రెవెన్యూ తరపున తహసిల్దార్‌లు హాజరు కావాలని సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో తహసిల్దార్ లక్ష్మి హాజరై వారి వారి సమస్యలను నోట్ చేసుకున్నారు. అనంతరం ఎంపిపి నాగేశ్వ ర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిల సమన్వయంతో నిర్వహించాలని కోరారు. అధికారులు వారి వారి పనులను ప్రజలకు సమస్యలు లేకుండా వారు డ్యూటీ చేయాలని అధికారులు ఆదేశించారు. సమావేశంలో ఎంపిడిఓ సాయిప్ర కాష్, ఎంపిటిసి సభ్యులు సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతు పండించిన పంటలకు ఐకేపీ ద్వారానే మద్ధతు ధర

**వెల్దండ, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలకు ఐకేపీ ద్వారా విక్రయించడం ద్వారానే మద్దతు ధర లభిస్తుందని, రైతు ఉత్పత్తుల రాష్ట్ర ప్రాజెక్టు కోఆర్డినేటర్ దామోదర్ అన్నారు.వెల్దండ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం వెల్దండ, చారకొండ, ఊర్కొండ, కల్వకుర్తి, వంగూరు మండలాలకు సంబంధించిన రైతు ఉత్పత్తి సంఘాలతో రైతు ఉత్పత్తుల పెంపుపై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ దామోదర్ మాట్లాడుతూ మండల రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా ఐకేపీ అధికారులు కూరగాయలతో పాటు మామిడి పంటను కొనుగోలు చేసి బయట మార్కెట్‌లో విక్రయించడంద్వారా మద్ధతు ధరలభించడంతో పాటు ఐకేపీ ఉత్పత్తుల సేకరణ కేంద్రానికి లాభా లు రావడం అభినందనీయమన్నారు. మండల రైతు ఉత్పత్తుల సేకరణ కేంద్రానికి ఉత్తమ అవార్డు వచ్చిందన్నారు. కార్యక్రమంలో వనపర్తి ఏపీడీ రేణుకదేవీ, లక్ష్మినారాయణ, అరుణ, రాములు, సుధాకర్, ఏపీఎంలు రాములునాయక్, సంతోష్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ ఉన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

**వెల్దండ, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో గురుస్వామి మెరుగు విష్ణుసాగర్ నివాసంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వ హించారు. అయ్యప్పనామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. అనంతరం భక్తులకు, స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు విష్ణుగౌడ్, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, జంగయ్య, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# పవిత్రమాసం ధనుర్మాసం

- జిల్లాలో ప్రారంభమైన వ్రత వేడుకలు
- నెలరోజులపాటు పాశురాల పఠనం
- దేవాలయాలలో ప్రతిరోజు ఒక పాశురం చొప్పున పఠించనున్న పురోహితులు
- ద్రావిడ భాషలో పాశుర పఠనం
- మన్యంకొండ దేవస్థానంలో ధనుర్మాస పూజలు ప్రారంభం

**దేవరకద్ర,డిసెంబరు 16 ప్రభాతవార్త:** జిల్లాలో ధనుర్మాస వ్రత వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది జిల్లాలో ధనుర్మాస వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా వేడుకలకు దేవాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు.దీనికిగాను జిల్లాలోని వైష్ణవ దేవాలయాలు ముస్తాబయ్యాయి. నెలరోజులపాటు ఈ వేడుకలను నిర్వహిస్తారు. సూర్యడు ప్రతినెలా మన సాంప్రదాయం ప్రకారం ఒక్కో రాశిలో ప్రవేశిస్తుంటాడు. ఆ ఒక్కొక్క రాశిలో ప్రవేశిస్తున్న సమయాన్ని సంక్రమణం అని అంటారు. తులలో ఉన్నప్పుడు కార్తీకమాసం వస్తుంది.అలాగే సూర్యుడు ధనస్సు రాశిలోకి ప్రవేశిస్తున్న సమ యాన్ని ధనుర్మాసం అని అంటారు. సాధారణంగా ధనుర్మా సం అని అంటారు. సాధారణంగా ధనుర్మాసం ఎప్పుడు కూడా మన చాంద్రాయణాన్ని అనుసరించి ప్రతి ఏడాది డిసెంబర్ 16వ తేదీన వస్తుంది. ధనుర్మాసం అనగానే తెల్లవారుజామున ప్రాత: కాలంలో దేవాలయాలలో సూర్యోదయానికి ముందే తెరచుకుంటాయి. ప్రధా నంగా వైష్ణవ దేవాలయాలలో ఈ వ్రత వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. సూర్యోదయానికి ముందే బ్రహ్మ ముహూ ర్తంలో అర్చన, పూజలన్నింటిని పురోహితులు పూర్తి చేస్తారు. ధను ర్మాసం అనేది అనాదిగా వస్తుంది. ధనుర్మాసానికి ఇంతటి ప్రాము ఖ్యత రావడానికి కారణం ఏంటంటే...

**ధనుర్మాసం విశేషం:** వేద పండితుల కథనం ప్రకారం ధనుర్మాసం విశిష్టత ఈ విధంగా ఉంది. తమిళనాడులోని విల్లిపుత్తూరు అనేట టువంటి గ్రామంలో విష్ణుచిత్తులవారు అనేవారు ఉండేవారు. ఆయ న కూతురే గోదాదేవి. చిన్నప్పటి నుంచి ఆమెకు శ్రీరంగనాథు డంటే అమితమైన భక్తి.తనకు సంపూర్ణంగా కర్త, కర్మ,క్రియ అన్ని శ్రీరంగనాథుడే అన్న భావనలో ఎప్పుడు ఆమె ఉండేది. ప్రతిరోజు విష్ణుచిత్తుల వారు పూలు తీసుకువచ్చి శ్రీ రంగనాథుడు వారికి ధరింపజేయడానికి పూలమాలలు కట్టడానికి గోదాదేవికి ఇస్తే పూల మాలలు అల్లిన తర్వాత వాటన్నింటిని కూడా ముందుగా ఆమెనే ధరించి అద్దంలో చూసుకునేది. ఆ తర్వాత అట్టి పూలమాలలను తీసుకెళ్లి శ్రీరంగనాథుడు వారికి పెట్టేవారు. ఒక రోజు ఆ పూల మాలలోని పుష్పాల మధ్య ఒక వెంట్రుక కనిపించడంతో గోదాదేవి తండ్రి విష్ణుచిత్తుల వారికి అనుమానం వచ్చింది. దీంతో తన కూతురు చేసే ఆ పనిని రహస్యంగా చూసిన ఆయన చాలా బాధ పడ్డారు. మహపరాధం జరిగిందని చాలా కుమిలిపోయారు. కానీ శ్రీరంగరాజుల వారు ఆయనకు స్వప్నంలో కనిపించి నీ కుమార్తె సాధారణమైనటువంటి కూతురు కాదు..ఆమె లక్ష్మీదేవితో సమానమైనటువంటి కూతురు అని అన్నారు. లక్ష్మి అంశంతో ఈ జగత్తులో తులసి కోటయందు ఉద్భవించినటువంటి తల్లి అని అన్నారు. ఆమె ధరించినటువంటి మాలలు నాకు చాలా ప్రీతికరమై నటువంటివని అన్నారు. ఆమె ధరించినటువంటి తర్వాతనే ఆ పూలమాలలు నేనే ధరిస్తానన్నారు. అందుకే ఈ చరితను ఆ ముక్త మాల్యద చరిత అని అంటారు. గోదాదేవి ఈనెల రోజులు సూర్యో దయానికి ముందే నిద్రలేచి శ్రీరంగనాథుడిని మేల్కొల్పడానికి శ్రీకృష్ణస్వామివారి బాల్యలీలా విశేషాదులను ఈమె గానం చేసింది. ఆ గానం చేసినటువంటి వాటినే తమిళంలోని ద్రావిడ భాషలో పాశురం అని పిలుస్తారు. అవి మొత్తం 30 పాశురములు వాటినే తిరుప్పావై శ్లోకాలని వాటికి పరమ పవిత్రంగా పేరు పెట్టడం జరి గింది. వీటికి ప్రధాన ఆధారం భాగవతం.శరదృతువు పోయి మార్గశిర మాసం ప్రారంభమే హేమంత ఋతువు. హేమంత ఋతువులో మొదటి మాసమే మార్గశిరమాసం.ఈ మార్గశిర మాసంలో సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించుట వంటి సమ యమే ప్రత్యేకంగా ధనుర్మాసం.మరల ధనస్సు రాశిని విడిచిపెట్టి మకరంలోకి ప్రవేశించేంత వరకు ఈ ధనుర్మాసం కొనసాగుతుంది. సంక్రాంతిభోగి పండగతో ఈ ధనుర్మాసం పరిసమాప్తి అవుతుంది. ఆ రోజు గోదాదేవి కళ్యాణం నిర్వహిస్తారు. ఈ విధంగా ధను ర్మాసం అనేక విశేషాలు ఉన్నాయి. ఇది సాధన సంబంధమైనటు వంటి మాసం. పొద్దునే నిద్రలేవడం, స్నానం చేసి దేవాలయాలకు వెళ్లడం, ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. అందుకే ఈ మాసాన్ని పరమ పవిత్రంగా పిలుస్తారు. విష్ణుమూర్తిని పొగడుతూ గోదాదేవి గానం చేసిన తిరుప్పావై శ్లోకాలను 30 రోజులపాటు ప్రతిరోజు ఒకపాశురం శ్లోకం చొప్పున దేవాలయాల్లో పురోహి తులు ఈ మాసంలో చదువుతారు. ద్రావిడ భాషలో ఈ శ్లోకాలను పురోహితు చదువుతారు. కాత్యాయనివ్రతం చేసే మాసమే ఈ ధనుర్మాస వ్రతానికిమూలం అని భాగవతం చెబుతుంది. గోపికలు శ్రీకృష్ణస్వామి వారిని భర్తగా పొందదానికి ఈ కాత్యా యని వ్రతం చేశారు. ఇంత విశిష్టత గల ధనుర్మాసం పూజా మహోత్సవం నిర్వహించడానికి జిల్లాలోని వైష్ణవ దేవాలయాలు సిద్ధమయ్యాయి. దీనికిగాను వైష్ణవ దేవాలయాలన్నింటిలో అన్ని ఏర్పాట్లు చేశారు.




మన్యకొండ దేవస్థానం

**మన్యంకొండలో ధనుర్మాసం పూజలు ప్రారంభం...**

జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం తెల్లవారుజామున ధనుర్మాసం పూజలు ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం ఈ వేడుకలను దేవస్థానంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈఏడాది కూడా ధనుర్మాసం పూజలకు దేవస్థానంలో అన్ని ఏర్పాట్లు చేశారు. దేవస్థానంలో నెలరోజుల పాటు ఈ వేడుకలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. సంక్రాంతి భోగి పండుగ రోజు గోదాదేవి కళ్యాణంతో ఈ వేడుకలు దేవస్థానంలో ముగుస్తాయి. ఈ సందర్భంగా దేవస్థానంలోని మండపంలో ధనుర్మాసం పూజ సందర్భంగా గోదాదేవి ఆలపించిన తిరుప్పావై శ్లోకాలలోని మొదటి శ్లోకాన్ని ద్రావిడ భాషలో పురోహితులు పఠించారు. ఈ విధంగా ప్రతిరోజు దేవస్థానంలో బ్రహ్మ ముహూర్తంలో ఈ శ్లోకాలను అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం పురోహితులు చదువుతారు. ఈ విధంగా ప్రతిరోజు దేవస్థానంలో బ్రహ్మ ముహూర్తంలో ఈ శ్లోకాలను అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం పురోహితులు చదువుతారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈట పురెందర్ కుమార్, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పర్యవేక్షకుడు నిత్యానందచారిలతో పాటు పురోహితులు,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**ఖిల్లాఘణపురం,డిసెంబర్16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలపై శుక్రవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమ నిల్వలు గల దుకాణ దారుడిపై కేసు నమోదు చేసినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి మల్లయ్య తెలిపారు. విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో భాగంగా మండల కేంద్రంలోని స్రవంతి ఫర్టిలైజర్ దుకానంలో తనిఖీలు నిర్వహించగా ఎరువుల వివరాల్లో తేడాలు గుర్తించడం జరిగిందని అన్నారు. 10 రకాల ఎరువులను నిల్వలు నమోదు చేసే పుస్తకాలకు, దుకాణంలో ఉన్న నిల్వలకు తేడాలు గుర్తించి దుకాణంలో ఎరువుల బస్తాలను జప్తు చేయడం జరిగిందని అన్నారు. డీఏపీ, యూరియా, మిశ్రమ ఎరువులు మొత్తం 599 బస్తాలు రూ.5లక్షల57వేల638 విలు వగల ఎరువు ధాన్యపు బస్తాలను స్వాధీనం చేసుకొని జిల్లా కలెక్టర్ కు నివేదికలు పంపుతున్నామని అన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు అక్రమంగా నిల్వలు ఉంచిన దుకాణదారుడిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మండల పరిధిలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు విత్తనాలు, ఎరువులు, మం దులు చట్టపరమైన విధానాలతో రైతులకు విక్రయాలు జరపాలని సూచించారు. అక్రమ నిల్వలు కలిగి ఉండి అనుమతి లేని విత్త నాలు ఫెస్టిసైడ్ మందులు అమ్మే దుకాణాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విజిలెన్స్ అధికారుల దాడులు జరుగుతున్న సందర్భంలో మండల కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

ఎరువుల దుకాణాలు మూతపడడం మండల కేంద్రంలో చర్చనీ యంశంగా మారింది. చాలా సంవత్సరాల నుండి ఈ ఎరువుల విక్రయాలు జరుపుతున్న ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు కనీసం రైతులకు విక్రయాలకు సంబందించిన రసీదులు ఇవ్వ కుండా రైతుల జేబులకు చిల్లులు పెడుతున్నారనే అపవాదు మం డల ప్రజల్లో వ్యక్తం అవుతుంది. విజిలెన్స్ అధికారుల దాడులు అన్ని దుకాణాల్లో జరగాలని మండల ప్రజలు కోరుతున్నారు. రైతులకు రసీదులు ఇవ్వకుండా అక్రమంగా క్రయ విక్రయాలు జరుపుతున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వాపోయారు. విజిలెన్స్ అధికారుల చర్యలతో ఒక్కసారిగా మండలంలోనిఎరువుల దుకాణాలవ్యాపారస్తుల్లో గుబులు మొద లైంది. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సీఐ నరసింహరాజు, ఏడీఏ విజయ్‌కుమార్, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## లోన్‌యాప్‌లతో జీవితాలు సర్వనాశనం

### సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం: ఎస్ఐ వెంకటేష్‌గౌడ్

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో శుక్రవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్సై వెంకటేష్ గౌడ్ అవగాహన కల్పించారు. లోన్ యాప్ లతో యువత జీవితాలను సర్వనాశనం చేసుకుంటుందని అభిప్రాయపడ్డారు. మోసపూరిత లోన్‌యాప్ లను నమ్మి యువ కులు రోడ్డుపై పడరాదని సూచించారు. సైబర్ నేరాలపై విద్యా ర్థులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు తెలపవద్దని అన్నారు. సైబర్ నేరాగాళ్ల ను బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, సెల్ ఫోన్ డేటా తెలు పుతే ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని అన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు తెలిపిన కొన్ని క్షణాల్లోనే సైబర్ నేరగాళ్ల బ్యాంకుల్లో నిల్వ చేసిన డబ్బులు మాయం చేస్తారని తెలిపారు. సైబర్‌నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని గుర్తు చేశారు. అధికారులమని చెప్పుకుంటూ ఫోన్లు చేసి ఏటీఎం కార్డు నెంబర్లు, సీవీవీ నెంబర్లు, పిన్‌నెంబర్లు అడిగే వారిని నమ్మరాదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లోన్‌యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారుజ సైబర్ నేరగాళ్ల లోన్‌యాప్‌లో ఫోన్ సమాచా రాన్ని సేకరించి ఫోన్ పే, గూగుల్ పే లలో ఉండే నగదును చోరీ చేస్తారని వివరించారు. సైబర్ క్రైమ్ కు గురైతే 1930 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. విద్యార్థులు



సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వెంకటేష్

చెడు అలవాట్లకు దూరంగాఉండాలని శ్రద్దగా చదువుకొని ఉన్న తంగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రభుత్వ నిబంధ నలకు విరుద్దంగా రోడ్లపై వాహనాలను తిప్పరాదని అన్నారు. సైబర్ నేరాలపై బాల్య వివాహాలపై విద్యార్థులు గ్రామాల్లో అవ గాహన కల్పించిప్రజలను చైతన్య పరచాలని అన్నారు. కార్యక్ర మంలో ఎఎస్ఐ రాములు, ఎస్సీ హాస్టల్ పర్యవేక్షణ సిబ్బంది అర్జున్, పోలీసు కానిస్టేబుల్ రమేష్, హోంగార్డు వెంకటేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ మాజీ ఎమ్మెల్యేని కలిసిన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు

**ఇటిక్యాల,డిసెంబరు 16 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం లో వచ్చే ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని అలంపూర్ బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరా మిరెడ్డి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అలంపూర్ నియోజ కవర్గంలో చల్లా వెంకటరామిరెడ్డికి మంచి పట్టు ఉండడం, కాంగ్రె స్ కుటుంబంగా పేరుగాంచిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి ఈనెల తొమ్మిదవ తేదీన ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి భారత్ రాష్ట్ర సమితి పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగానే మర్యాదపూర్వకంగా శుక్రవారం హైదరాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల జడ్పీ టిసిలు, ఎంపిపిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కలి సిన అలంపూర్ నియోజకవర్గ మండలాల ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని గ్రూపులుగా కట్టరాదని ఐకమ త్యంతో పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం సమన్వయంతో పనిచేసి గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బహుమతిగా ఇద్దా మని నాయకులకు సూచించారు. అలంపూర్ నియోజకవర్గంలో ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకుండా కలిసికట్టుగా ముందుకు సాగుదామని అదేవిధంగా వివాదాలకు దూరంగా ఉందామని ఈ



సందర్భంగా నాయకులతో చల్లా వెంకటరామిరెడ్డి వివరించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి నిరంజన్‌రెడ్డి కూడా వారంతా కలిశారు. ఏడాదిగా అధికార పార్టీ ఎమ్మెల్యే అబ్రహాం పోకడలునచ్చక వైరివర్గంగాఅంటి ముట్టనట్లుగా ఎమ్మెల్యేకు దూరంగా ఉంటూవచ్చారు.ఈసందర్భంగానే మంత్రి నిరంజ్‌రెడ్డిని వారు కలుసుకుని అలంపూర్ నియోజకవర్గంలో పార్టీ పరంగా చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. అలంపూర్‌లో వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేయాలని మంత్రికి వివరించారు. మంత్రి నిరంజన్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీనేత,మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డిని కలిసిన వారిలో ఇటిక్యాల జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ రంగారెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్లు శ్రీధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ నేతలు నరసింహారెడ్డి, నేతలు తేజ, మూగెన్న, ఇటిక్యాల మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎర్రశేఖర్

**ఊర్కొండ, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** బొమ్మరాశిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెంటయ్య ఇటీవల అనారోగ్య సమస్యల కారణం గా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎర్రశేఖర్ శుక్రవారం పెంటయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పెంటయ్య ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. అదే విధంగా ఊర్కొండ మండ ల కేంద్రానికి చెందిన బండి హరీష్ శుక్రవారం అకస్మికంగా మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎర్రశేఖర్‌లు పరామర్శించి మృతుని కుటుంబానికి అండగా నిలుస్తా మన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్‌పాషా, అల్వాల్‌రెడ్డి, షైబాజ్, శేఖర్, గెల్వలయ్య, మనోహర్‌రెడ్డి, వహిద్, విజయుడు, బోయరవి,రాజు, ఆది,కంఠం యాదయ్య, రాములు, రఫిక్,భాస్కర్,అల్వాల్‌రెడ్డి, సాయిలు,వాడ్యాల విజయ్, యాద య్య, జంగయ్య, శ్రీను, రమేష్ తదితరులు ఉన్నారు.

## బీఎస్పీ పార్టీ వనపర్తి అసెంబ్లీ ఇన్చార్జ్‌గా బహుజన రమేష్

**వనపర్తి టౌన్,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఈసీ సమావేశంలో వనపర్తి జిల్లాలో పార్టీ బలోపే తానికి తీసుకోవాల్సిన కార్యక్రమాల రూపకల్పన కొరకు బహుజన సమాజ్ పార్టీ వనపర్తి నియోజకవర్గం అధ్యక్షులు గట్టు మన్నెం అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ఈసీ సమావేశంలో శ్రీరంగాపూర్ మండలానికి చెందిన బహుజన్ రమేష్ ను పార్టీ వనపర్తి నియో జకవర్గం ఇన్చార్జ్‌గా జిల్లా అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ చేతుల మీదుగా నియామకపత్రం ఇచ్చారు.ఈ సమావే శానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ, జిల్లా ఇన్చార్జ్ గణపురం కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావే శానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం మహేష్, జిల్లా కార్యదర్శి మొల్గర తిరుమలేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**దేవరకద్ర,డిసెంబరు 16 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామస్మరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనం తరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ కల్వ కన్నయ్య శెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నరాజమూర్‌లో అంజనేయస్వామికి పూజలు

**దేవరకద్ర,డిసెంబరు 16 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. సాంప్రదాయరీతిలో ఈ పూజలను పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిర భక్తులు ఉపవాసదీక్షలతో వచ్చి స్వామి వారికి దాసంగాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. తీపివంటకాలతో స్వామి వారికి నైవాధ్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని కూడ అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్,ఫౌండర్ ట్రస్టీ గోపాలచారి,మేనేజర్ ప్రసాద్‌లతో పాటు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.